www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 332 ISSUE : 332 | గురువారం, 30 ఏప్రిల్, 2026 THURSDAY, APRIL 30, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## ఇక ప్రతి నెలా రూ.1000 కోట్లు!

• రాష్ట్రంలో ఉద్యోగుల బిల్లుల క్లియరెన్స్‌కు ప్రస్తుతం ఇస్తున్న రూ.700 కోట్లను పెంచిన సర్కారు • జీపీఎఫ్ బిల్లుల క్లియరెన్స్‌కు వినియోగం • స్కాలర్‌షిప్‌ల సమస్యను పరిష్కరిస్తాం • డిప్యూటీ సిం మల్లు భట్టి విక్రమార్క

2 లో..

# తుమ్మిడిహట్టి @150 మీటర్లు



• మహారాష్ట్రలో ముంపు లేకుండా బ్యారేజీ నిర్మాణం • నేరుగా ఎల్లంపల్లికి గ్రావిటీతో 100 టీఎంసీల జలాలు • కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అనుమతి ఇప్పించాలి • ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి • కిషన్‌రెడ్డితో మాట్లాడి ఒప్పించాలని మంత్రి ఉత్తమ్‌ను ఆదేశించిన సిఎం

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 29:

తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాంటూ ంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తవ్ కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సుగా ఉంటుందని అన్నారు. నీటి నాణ్యత ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుద శాఖ మంత్రి ఉత్తవ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనసిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మడిహట్టి నుంచి ఎలః2ంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదన పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాగు ప్రతిపాదనప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యో ఖర్చు, అను, ప్రతీ లః4లః99 క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెలః2డించారు. అధికారుసూచించిన ప్రతిపాదనసిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షవర్షాకాం లోపు పూర్తి చేయాలః93 అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్ట్‌నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్ట్‌జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ పునరుద్ధరణ కోసం నియమించిన మిగతా 2లో..



రాష్ట్ర డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన డీజీపీకి సిఎం అభినందనలు తెలిపారు.



గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్‌ఎంబీ) చైర్మన్ పద్మా దొర్జే గ్యాంబా బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా ఆయన భేటీ అయ్యారు. గోదావరి బోర్డుకు అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన కోరగా... సీఎం అందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

## ఇక సర్కార్ మెట్రో



• ఎల్‌అండ్‌టితో ఒప్పందం పూర్తి • రూ.1,461.47 కోట్ల విలువైన వందశాతం షేర్ల స్వాధీనం • రూ.13,538.53 కోట్ల అప్పు ప్రభుత్వ హామీతో రీఫైనాన్స్ • ముఖ్యమంత్రితో ఎల్‌అండ్‌టి చైర్మన్ భేటీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 29:

ఇప్పటి వరకు ఎల్‌అండ్‌టి ఆధీనంలో ఉన్న మెట్రో రైలును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఎల్‌అండ్‌టి కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ బుధవారం స్టేట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మిగతా 2లో..



2 లో..

## వర్ష బీభత్సం

• బెంగళూరులో కూలిన బౌలింగ్ ఆస్పత్రి ప్రహరీ • ఫుట్‌పాత్ వ్యాపారులపై పడ్డ శిథిలాలు • ఎనిమిది మంది మృతి, మృతుల్లో ముగ్గురు చిన్నారులు • ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎం సిద్దరామయ్య • మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటన

# పదిలో 95.15% ఉత్తీర్ణత

• ఎస్సెస్సీ బోర్డు చరిత్రలోనే రికార్డ్ ఫలితాలు
• ఫలితాల్లో మళ్లీ బాలికలదే పైచేయి
• ములుగు జిల్లా టాప్.. హైదరాబాద్ లాస్ట్
• జూన్ 5 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 29:

రాష్ట్రంలో ఈసారి పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో రికార్డ్ స్థాయి ఉత్తీర్ణతా శాతం నమోదైంది. అత్యధికంగా 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,26,166 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 4,97,312 మంది ఉత్తీర్ణులయ్యారు. నిరుటితో పోల్చితే ఈ ఏడాది 3శాతం మంది విద్యార్థులు అధికంగా ఉత్తీర్ణత సాధించడం విశేషం. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కేకేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ బుధవారం పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ములుగు జిల్లా 99.30%తో ముందంజలో ఉండగా, 89.23%తో హైదరాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. నిరుడు 92.78% ఉత్తీర్ణత నమోదైతే, ఈసారి 95.15%తో ఎస్సెస్సీ బోర్డు చరిత్రలోనే రికార్డుస్థాయి ఉత్తీర్ణత నమోదైంది. కొవిడ్ కాలంలో పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులందరినీ ఉత్తీర్ణులను చేయడంతో అప్పుడు 100% ఉత్తీర్ణత నమోదైంది. ఆ ఫలితాలను మినహాయిస్తే ఎస్సెస్సీ బోర్డు చరిత్రలోనే ఈ విద్యాసంవత్సరంలో అత్యధికంగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ పీవీ శ్రీహరి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జీ రమేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పదో తరగతి ఫలితాల్లో ఈసారి కూడా బాలికలే సత్తాచాటారు. ఈసారి 96.26% మంది బాలికలు మిగతా 2లో..

# పెట్రో ధరలు పెంచేది లేదు

• ఎన్నికలు ముగియగానే కేంద్రం పెట్రోల్, డీజిల్ ధర పెంచుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు • పనికిరానోళ్ల మాటలను ప్రజలు నమ్మొద్దు • రాష్ట్రంలో సమృద్ధిగా పెట్రో నిల్వలు • కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి • వదంతుల వల్లే ప్రజల్లో ఆందోళన • మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 29:

నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియగానే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతుందన్న ప్రచారంలో వాస్తవంలేదని, ధరలు పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. దేశానికి అవసరమైన పెట్రోల్, డీజిల్‌లో 88 శాతం ఇతర దేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు. ఒకవేళ ధరలు పెంచాల్సిన పరిస్థితి వస్తే.. ప్రభుత్వమే ప్రజలకు నేరుగా చెబుతుందని మిగతా 2లో..

# బెంగాల్‌లో రికార్డు పోలింగ్

• రెండో విడతలో 92.48 శాతం నమోదు • స్వాతంత్ర్యానంతరం ఇదే అత్యధికం • పలు చోట్ల హింసాత్మక ఘటనలు నమోదు



కోల్‌కతా, ఏప్రిల్ 29: పశ్చిమ బెంగాల్‌లో బుధవారం జరిగిన రెండో, ఆఖరి విడత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ పోలింగ్ నమోదైంది. రాత్రి 7.45 గంటలకు 91.66 శాతం ఓటింగ్ నమోదవ్వగా, తర్వాత దానిని 92.48గా సవరించారు. ఇంకా లక్షలాది మంది ఓటర్లు ఓటు వేసేందుకు లైన్లలో వేచి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఏప్రిల్ 23న జరిగిన మొదటి విడత ఎన్నికల్లో 93.19 శాతం పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. 142 నియోజకవర్గాలకు జరిగిన రెండో విడత ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొనడం కన్పించింది. రెండు విడతల పోలిం గ్ శాతం పరిశీలిస్తే రాష్ట్రంలో సరాసరి 92.84 ఓటింగ్ శాతం నమోదైనట్టు ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బెంగాల్ రాష్ట్ర చరిత్రలో ఇంత అధికంగా పోలింగ్ శాత ం నమోదవ్వడం ఇదే ప్రథమమని తెలిపారు. 15 ఏండ్ల పాటు రాష్ట్రం లో అధికారంలో ఉన్న మమతా బెనర్జీ మరోసారి అధికారంలో కొనసాగాలని భావిస్తుండగా, మిగతా 2లో..

## మమత కోటలో బీజేపీ పాగా..

2 లో..

• మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ జోస్యం





## మే 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం

• ప్రధాని నరేంద్ర మోదీ ధీమా

2 లో..

## అస్సాంలో కమలం హ్యాట్రిక్

• ఎగ్జిట్ పోల్స్ ఏకగ్రీవం

# తుమ్మిడిహట్టి @150 మీటర్లు

(మొదటి పేజీ తరువాయి)



సమన్వయ కమిటీ బ్యారేజ్ సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనుత్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పను వివరాఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులః5 సూచించారు. ఇరి గేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తవ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులు భేటీ అయ్యారు. తుమ్మి డిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టే కార్యాచర ణ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎం ఎంసీహెచ్‌ఆర్డీలో ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు ఆదేశాలిచ్చారు. ముఖ్యమంత్రితో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డితో పాటు నీటి పారుదల శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టిని ఎంత ఎత్తున నిర్మించాలి. ఎంత ఎత్తులో నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుందని సమావేశంలో అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ. 11 వేల కోట్లు ఖర్చు చేసిందని, కొన్ని ప్రాంతాల్లో కాల్వల నిర్మాణం కూడా జరిగింది. 71.5 కి.మీ మేరకు కెనాల్ వర్క్ జరిగిందని అధికారులు వివరించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందని, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని సూచించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలన్నిటిని సద్వినియోగం చేసుకునేందుకు 150 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించాలని నిపుణులు సూచించారు. గతంలో జరిగిన చర్చల ప్రకారం మహారాష్ట్ర 148 మీటర్ల ఎత్తు నిర్మించేందుకు అంగీకరించిందని, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందని మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఇంజనీరింగ్ నిపుణులు సూచించారు. ఈ బ్యారేజీ నిర్మాణం చేపడితే ఆదిలాబాద్‌తో పాటు తెలంగాణలో మెట్ట ప్రాంతాల రైతులకు సాగు, తాగు నీటిని అందించవచ్చని, అలాగే, తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించేందుకు వీలుంటుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రాజెక్ట్ ప్రాధాన్యత దృష్ట్యా వెంటనే మహారాష్ట్రతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని, ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వెంటనే లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి సూచించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మించాల్సిన అవసరం ఉన్నందున మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కిషన్ రెడ్డికి తెలంగాణ రైతుల తరఫున కూడా విజ్ఞప్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే, రేపు కేంద్ర మంత్రి అపాయింట్మెంట్ తీసుకొని నేరుగా కలిసి చర్చించాలని కూడా చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్దరణ చర్యల్లో భాగంగా చేపడుతున్న జియో టెస్టింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వానలు పడేలోపు పనులు పూర్తి చేయాలని మరోసారి స్పష్టం చేశారు.

# ఇక సర్కార్ మెట్రో

(మొదటి పేజీ తరువాయి)

కలిశారు. వారు ఇరువురు మెట్రో బదిలీకి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ఎల్‌అండ్‌టి ఇన్ని సంవత్సరాలుగా నిర్వహించిన ఆపరేషన్స్, భవిష్యత్‌లో రెండోదశ మెట్రో పనుల్లో ఆ కంపెనీ భాగ స్వామ్యంపై వారిద్దరూ ప్రాథమికంగా చర్చించారు.

**వంద శాతం షేర్లు రూ.1,461.47 కోట్ల ఈక్విటీ విలువ స్వాధీనం**

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-Iను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. ఈ మేరకు ఎల్ అండ్ టితో కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే హెచ్ఎంఆర్ఎల్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, హెచ్ఎంఆర్ఎల్ ఎండి సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టి, ఎల్‌టిఎంఆర్‌హెచ్ఎల్ ప్రతినిధులు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎల్ అండ్ టి, ఎల్‌టిఎంఆర్‌హెచ్ఎల్ లిమిటెడ్ సంస్థలతో షేర్ల కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఎల్‌టిఎంఆర్‌హెచ్ఎల్‌కు ఉన్న వంద శాతం షేర్లను రూ.1,461.47 కోట్ల ఈక్విటీ విలువకు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఒప్పందంపై హెచ్ఎంఆర్ఎల్ తరఫున ఎండి సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టి లిమిటెడ్ తరఫున డి.కె.సేన్, ఎల్‌టిఎంఆర్‌హెచ్ఎల్ తరఫున కెవిబి రెడ్డి సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఎల్ అండ్ టి హామీతో ఎల్‌టిఎంఆర్‌హెచ్ఎల్ పై ఉన్న రూ. 13,538.53 కోట్ల అప్పును (2026, ఏప్రిల్ 30వ తేదీ నాటికి) రాష్ట్ర ప్రభుత్వం హామీతో రీఫైనాన్స్ చేస్తారు. ఈ లావాదేవీకి ట్రాన్సాక్షన్ అడ్వైయిజర్‌గా ఐడిబిఐ క్యాపిటల్ వ్యవహరించగా, లీగల్ అడ్వైయిజరీ సేవలను శరాఫ్ అండ్ పార్టనర్స్ అందించింది.

**సుమారు 86 కోట్ల ప్రయాణాలు**

హైదరాబాద్‌లో ఎల్ అండ్ టి మెట్రోరైల్ (హైదరాబాద్) లిమిటెడ్ సంస్థ 2017, నవంబర్ నుంచి మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల నెట్‌వర్క్‌తో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-Iను నిర్వహిస్తోంది. మెట్రోలో ప్రస్తుతం రోజుకు సుమారు 4.50 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. మెట్రో ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 86 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయి. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-Iను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్-I, ప్రతిపాదిత ఫేజ్-II నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, ప్రణాళిక, అమలు, సేవల అందజేతలో సమన్వయం సాధ్యమవుతోంది. భవిష్యత్‌లోనూ హైదరాబాద్‌కు మరింత సమగ్ర, ఆధారపడదగిన, ప్రయాణికులకు అనుకూలమైన మెట్రో రైలు నెట్‌వర్క్ ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ఇక ప్రతి నెలా రూ.1000 కోట్లు!

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 29:**



రాష్ట్రంలో ఉద్యోగుల బిల్లుల క్లియరెన్స్ కోసం ప్రతి నెలా విడుదల చేస్తున్న మొత్తాన్ని ప్రభుత్వం పెంచింది. ఇప్పటి వరకూ నెలకు రూ.700 కోట్లు విడుదల చేస్తుండగా.. దాన్ని రూ.1000 కోట్లు చేసింది. ఏప్రిల్ నెలకు సంబంధించి రూ.1000 కోట్లను విడుదల చేసింది. ఇకపై ప్రతి నెలా ఇంతే మొత్తం విడుదల చేస్తామని ప్రకటించింది. ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు, జీపీఎఫ్, టీజీఎల్ఐసీ, కమ్యూటేషన్, ఆర్జిత సెలవుల ఎన్‌క్యాషమెంట్ వంటి పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌కు ప్రతి నెలా రూ.700 కోట్లను విడుదల చేస్తామని సర్కారు గత ఏడాది ప్రకటించింది. ఆ మేరకు 2025 ఆగస్టు నుంచి ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తోంది. కానీ, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులకు అవి సరిపోవడం లేదని, నిధులు పెంచాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి రూ.1000 కోట్ల చొప్పున విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఏప్రిల్‌కు సంబంధించిన రూ.1000 కోట్లను బుధవారం విడుదల చేశారు. ఈసారి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్(జీపీఎఫ్) బిల్లులను క్లియర్ చేయడానికి ఈ నిధులను వినియోగించనున్నారు. 2025 అక్టోబరు నుంచి పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ బిల్లులు క్లియర్ కానున్నాయి. కాగా, ఉద్యోగుల మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా ప్రాధాన్య క్రమంలో చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. విద్యార్థుల స్కాలర్‌షిపల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు. విద్యా శాఖ అధికారులతో బుధవారం ప్రజాభవన్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. పేద విద్యార్థుల స్కాలర్‌షిపల సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# బెంగళూరులో వర్షబీభత్సం

**బెంగళూరు, ఏప్రిల్ 29:** బెంగళూరులో బుధవారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే శివాజీనగర్ లోని బౌరింగ్ ఆస్పత్రి ప్రహరీ గోడ కూలిపోవడంతో ఎనిమిది మంది చనిపోయారు. వీరిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. భారీ వర్షం కురియడంతో బౌరింగ్ అండ్ లేడీ కర్జన్ ఆస్పత్రి ప్రాంతంలో కొందరు గోడ దగ్గర తలదాచుకున్నారు. ఈ క్రమంలోనే ఒక్కసారిగా ఆస్పత్రి ప్రహరీ గోడ కూలిపోయింది. స్పాట్ లోనే ఎనిమిది మంది చనిపోయారు. మృతి చెందిన వారంతా వ్యాపారులని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల నుంచి మృతదేహాలను వెలికి తీశారు. ఈ ఘటనలో గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన సీఎం సిద్దరామయ్య, మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.






# పెట్రో ధరలు పెంచం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ప్రతిపక్ష నేతలు, సోషల్ మీడియా ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథిగృహంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు. రాష్ట్రంలో 4,325 పెట్రోల్ బంకులుంటే... బుధవారం ఉదయం నాటికి 106 బంకుల్లో మాత్రమే నిల్వలు లేవని, వాటిలో కూడా నిల్వలను పునరుద్ధరించేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. ఒక్కసారిగా డిమాండ్ పెరగటం, ట్యాంకర్ల సర్దుబాటు చేయటం, ఇండెంట్లు ఆలస్యంగా పెట్టడం, ముందస్తు డబ్బుల చెల్లింపులు చేయాల్సి రావటంతో సరఫరాలో కొన్ని సమస్యలు వచ్చాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు జిల్లాల్లో మొదలైన సమస్య తెలంగాణకు పాకిందని.. సోషల్ మీడియా ప్రచారం, ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారంతో ప్రజల్లో ఆందోళన నెలకొందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇళ్లలో డ్రమ్ములు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్‌ను నిల్వచేసుకోవటం ప్రమాదకమని, వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. సాధారణంగా రాష్ట్రంలో రోజూ పెట్రోల్ డిమాండ్ 6,400 కిలోలీటర్లు ఉంటుందని, ఇప్పుడు 10,300 కిలో లీటర్లకు పెరిగిందని చెప్పారు. హైదరాబాద్‌లో సాధారణ డిమాండ్ ఒక రోజుకు 3,200 కిలో లీటర్లు కాగా... ప్రస్తుతం 6,400 కిలో లీటర్లకు పెరిగిందని వెల్లడించారు. రాష్ట్రంలో డీజిల్ డిమాండ్ సాధారణ రోజుల్లో 8 వేల కిలోలీటర్లు ఉంటే... ఇప్పుడు 15,500 కిలోలీటర్లకు పెరిగిందని, హైదరాబాద్‌లో 2,700 కిలోలీటర్ల నుంచి 5,060 కిలోలీటర్లకు పెరిగిందని తెలిపారు. కొరత ఉందంటూ పనికిరానోళ్లు ప్రకటనలు చేస్తే ప్రజలు భయపడొద్దని కిషన్‌రెడ్డి సూచించారు. బల్క్ కొనుగోలుదారులకు సబ్సిడీ తగ్గించటంతో వారు కూడా సాధారణ బంకులకు వచ్చి కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి తెలిపారు. 5 కిలోల వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్లు సమృద్ధిగా ఉన్నాయని.. హాస్టళ్లు, చిరు వ్యాపారులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసేవారిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, పోలీసు కమిషనర్ దృష్టిపెట్టాలని కోరారు. 140 కోట్ల మంది టెన్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక్కరే తీసుకుంటారని, ప్రజలు నిశ్చింతగా ఉండాలని కిషన్‌రెడ్డి కోరారు. ఏవైనా సమస్యలుంటే.. 70459 51163 నెంబరుకు ఫోన్‌చేసి చెప్పొచ్చని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**వదంతులు నమ్మొద్దు!: ఉత్తమ్**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, ప్రజల అవసరాలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సరఫరా మెరుగు పరచటంకోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశామని, ఫిర్యాదులకోసం టోల్ ఫ్రీ నెంబరు- 1967 ఏర్పాటుచేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వదంతులతోనే ప్రజల్లో అనవసర ఆందోళన నెలకొందని చెప్పారు. రాష్ట్రంలో ఈ నెల 28 తేదీన ఒకేరోజు రికార్డు స్థాయిలో 3,817 ట్యాంకర్ల ద్వారా ఇంధనం సరఫరా చేసినట్లు పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. ఒక్క రోజులో 36,404 కిలో లీటర్ల ఇంధన సరఫరా చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతలేదని స్పష్టంచేశారు.'



# బెంగాల్‌లో రికార్డుస్థాయి పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

తొలిసారిగా బెంగాల్ పీఠాన్ని అధిష్ఠించేందుకు బీజేపీ ఉవ్విళ్లూరుతున్నది. పోలింగ్ సందర్భంగా పలుచోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి. డైమండ్ హార్బర్‌లోని పలు కేంద్రాల్లో ఈవీఎంలలో కమలం గుర్తు కనిపించకుండా బ్లాక్ చేశారని బీజేపీ ఆరోపించింది. దీనిపై ఈసీ దర్యాప్తునకు ఆదేశించింది. ఆరోపణలు నిజమని తేలితే రీపోలింగ్ నిర్వహిస్తామని ప్రకటించింది. మరోవైపు ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగడం లేదని ముఖ్యమంత్రి మమ తా బెనర్జీ తీవ్ర ఆరోపణ చేశారు. ఎన్నికల నిమిత్తం రాష్ట్రంలో మోహరించిన కేంద్ర బలగాలు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. తమ పార్టీ కార్యకర్తలను వారు భయభ్రాంతులకు గురి చేసి పోలింగ్ బూత్‌ల నుంచి వెళ్లగొట్టారని మమత తెలిపారు.

## మమత కోటలో బీజేపీ పాగా..

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ ఓటేశారా? టీఎంసీ హవాకు ఈసారి గండి పడి, బీజేపీ విజయం సాధించనుందా? పలు ఎగ్జిట్ పోల్స్ అవుననే చెబుతున్నాయి. చాణక్య స్ట్రాటజీస్, మ్యాట్రిజ్, ప్రజాపోల్, పోల్ డైరీ వంటి ఎగ్జిట్‌పోల్స్ బీజేపీకి పట్టం కట్టాయి. పీపుల్స్ పల్స్, జన్‌మత్ పోల్స్, బీకాన్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలు టీఎంసీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పాయి. నువ్వా-నేనా అన్న రీతిలో టీఎంసీ-బీజేపీ మధ్య పోటీ ఉందని జేవీసీ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది.

**చాణక్య స్ట్రాటజీస్:** చాటక్య స్ట్రాటజీస్ అంచనా ప్రకారం టీఎంసీకి ఈసారి గట్టి ఎదురుదెబ్బ తగలనుంది. బీజేపీ 150 నుంచి 160 స్థానాలను గెలుచుకోనుంది. టీఎంసీ 130-140 సీట్లు దక్కించుకుంటుంది. కాంగ్రెస్ 2-4 సీట్లు గెలుస్తుంది.

**మ్యాట్రిజ్ సర్వే:** మాట్రిజ్ సర్వే సైతం బీజేపీకే పట్టం కట్టింది. బీజేపీ 146-161 సీట్లు, టీఎంసీ 125-140 సీట్లు గెలుచుకుంటాయి.

**ప్రజా పోల్:** ఈ సర్వే ప్రకారం బీజేపీ 178-208 సీట్లు గెలుచుకుంటుంది. టీఎంసీ 85-110 సీట్లకే పరిమితమవుతుంది. ఇతరులు జీరో నుంచి 5 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉంది.

**పోల్ డైరీ:** పోల్ డైరీ సర్వేలోనూ బీజేపీ 142-171 సీట్లు గెలుచుకుంటుంది. టీఎంసీ 99-127 సీట్లు దక్కించుకుంటుంది. కాంగ్రెస్ 3-5, ఇతరులు 2-4 స్థానాలు గెలుచుకుంటారు.

**పీపుల్స్ పల్స్:** టీఎంసీ 177-187 సీట్లు గెలుచుకుని మరోసారి విజయం హస్తగతం చేసుకుంటుందని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. బీజేపీ 95-110 సీట్లు దక్కనున్నాయి. కాంగ్రెస్ 1-3 సీట్లు గెలుచుకుంటుందని, సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ ఫ్రంట్ ఖాతా కూడా తెరవదని అంచనా వేసింది.

**జన్‌మత్ పోల్స్:** టీఎంసీకి అఖండ్ విజయం సాధిస్తుందని జన్‌మత్ పోల్స్ అంచనా వేసింది. టీఎంసీకి 195-200 సీట్లు వస్తాయని, బీజేపీ 80-90 సీట్లు దక్కించుకుటుందని, కాంగ్రెస్ 1-3 సీట్లు, వామపక్షాలకు 0-1 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

**హోరాహోరీ..:** కాగా, టీఎంసీ, బీజేపీ మధ్య పోరు హోరాహోరీగా ఉంటుందని జేవీసీ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. టీఎంసీకి 131-152, బీజేపీకి 138-159 సీట్లు వస్తాయని అంచనా వేసింది. కాంగ్రెస్-2, ఇతరులకు ఒక సీటు వస్తాయని జోస్యం చెప్పింది.

## మే 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం: మోడీ

**హర్దోయీ:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హార్డోయిలో గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు.

## అస్సాంలో కమలం హ్యాట్రిక్..

**గౌహతి:** అస్సాంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకోనుంది. బీజేపీ వరుసగా హ్యాట్రిక్ విజయం అందుకోనుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. బీజేపీ 85 నుంచి 95 సీట్లు గెలుచుకోనుందని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. కాంగ్రెస్ పార్టీ 25 నుంచి 32 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. కాగా, బీజేపీ 88 నుంచి 98 సీట్లు గెలుచుకుంటుందని, కాంగ్రెస్ 22 నుంచి 32 సీట్లు, ఇతరులు 3-5 సీట్లు గెలుచుకుంటారని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. పీపుల్స్ పల్స్ సైతం బీజేపీకే పట్టం కట్టింది. బీజేపీ 68-72, కాంగ్రెస్ 22-26, ఏజీపీ 7-10, బీపీఎఫ్ 8-9 సీట్లు గెలుచుకుంటాయని తెలిపింది. పల్స్ టుడే అంచనా ప్రకారం బీజేపీకి 88-92 సీట్లు, కాంగ్రెస్‌కు 29-32, ఇతరులకు 4-6 సీట్లు వస్తాయి. ఎస్‌ఏఎస్ గ్రూప్ సైతం బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని తెలిపింది. బీజేపీ 84-90, కాంగ్రెస్ 40-60, ఇతరులకు 2-3 సీట్లు వస్తాయని అంచనా వేసింది. యాక్సిస్ మై ఇండియా సైతం బీజేపీ క్లీన్ స్వీప్ సాధిస్తుందని ఢంకా బజాయించింది. ఎన్డీయేకు 88 నుంచి 100 సీట్లు వస్తాయని తేల్చిచెప్పింది. కాంగ్రెస్ కూటమికి 24 నుంచి 36 సీట్లు రానున్నట్టు తెలిపింది. 48 శాతం ప్రజలు ముఖ్యమంత్రిగా హిమంత్ బిశ్వ శర్మ వైపు మొగ్గుచూపుతుండగా, 32 శాతం ఓటర్లు కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ వైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొంది.

# పదిలో 95.15% ఉత్తీర్ణత

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తీర్ణత సాధించగా, 94.07% మంది బాలురు పాసయ్యారు. అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిలు 2.19% అధికంగా ఉత్తీర్ణులయ్యారు. నిరుడు బాలికలు 94.26%, బాలురు 91.32% చొప్పున ఉత్తీర్ణత సాధించారు. జిల్లాల వారీగా తీసుకుంటే ములుగు జిల్లా 99.30%తో అన్ని జిల్లాల కంటే అత్యధిక ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచింది. ఆ తర్వాత 99.03%తో నాగర్‌కర్నూల్, 98.96%తో నిర్మల్ జిల్లాలు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. హైదరాబాద్ జిల్లా 89.23 శాతంతో చివరిస్థానంలో నిలిచింది. ఈసారి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్లను సైతం ముద్రించారు.

# టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన గాంధీజీ పాఠశాల విద్యార్థులు







## మండల మొదటి,రెండవ స్థానాల్లో గాంధీజీ విద్యార్థులు

**నాంపల్లి ఏప్రిల్ 29(వార్త వేదిక సూర్య)**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి గాంధీజీ పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటారు..600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచారు.ఈ పాఠశాలకు చెందిన కర్నాటి భువన 567, వల్లపు శ్రీజ 567 ఇద్దరు విద్యార్థులు మండల మొదటి ర్యాంకు మరియు మారపాకుల జశ్విత 562 మార్కులు మండల రెండవ ర్యాంక్ సాధించి గాంధీజీ విద్యార్థులు సత్తా చాటారు.51 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, 51మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి,100 శాతం ఫలితాలను సాధించారు. మండల ప్రథమ స్థానంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రతిభలో కొదవలేదని , మట్టిలో మాణిక్యాలు అని నిరూపించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిలను అభినందించారు...

# ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన నారాయణ నల్గొండ బ్రాంచ్ విద్యార్థులు




**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 29 (వార్తా వేదిక సూర్య )**

తెలంగాణ రాష్ట్రం లో ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన నారాయణ నల్గొండ బ్రాంచ్ విద్యార్థులు ఆమనగంటి సింధు, అలుగుబెల్లి నేహా రెడ్డి ని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. తక్షణమే కోమటిరెడ్డి వెంకటరెడ్డి సింధుకి 50000, అలుగుబెల్లి నేహా రెడ్డి కి 50000రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసినారు. భవిష్యత్తులో విద్యకు అవసరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. జె . ఈ.ఈ మెయిన్స్ 2026లో ఎ ఐ ఆర్ ర్యాంక్స్ సాధించిన నారాయణ నల్గొండ బ్రాంచ్ విద్యార్థులు : ఎ. అఖిల్ 480 వ ర్యాంక్, వై. రామ్ చరణ్ 528వ ర్యాంక్, ఎ. శ్రీవల్లి 3442 వ ర్యాంక్, హుసైఫ్ 11,816వ ర్యాంక్, వి. అంజనీ దేవి శ్రీ ప్రసాద్ 16,809 వ ర్యాంక్ టాప్ 30,000 లోపు 15 ర్యాంకులు సాధించబడ్డాయి.

ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ కే శ్రీనివాస్ రెడ్డి , ఏజీఎం జే వెంకట్ రెడ్డి , ప్రిన్సిపాల్ ఎన్ శేఖర్ రెడ్డి , ఏవో చంద్రమోహన్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్. ఎస్. సి ఫలితాలలో కె. జి. బి. వి గుర్రంపోడు విద్యార్థుల ఘన విజయం





**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 29 (వార్తా వేదిక సూర్య )**

బుధవారం విడుదలైన ఎస్. ఎస్. సి ఫలితాలలో కె. జి. బి. వి గుర్రంపోడు విద్యార్థులు 94.44 % ఉత్తీర్ణత తో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం 36 మంది విద్యార్థుల లో 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఆర్. మీనాక్షి 526 , జ్ఞానేశ్వరి 513 అత్యుత్తమ మార్కులు సాధించారు. వీరిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# మూసీ పునరుజ్జీవం పేరిట రియల్ వ్యాపారం

## డీపీఆర్ లేకుండానే భారీ నిర్మాణాలా? ఇందిరాపార్కు వద్ద ప్రజా కమిటీ సత్యాగ్రహం

**కవాడిగూడ, ఏప్రిల్ 29:** డీపీఆర్ లేకుండానే మూసీ రివర్ ఫ్రంట్ ఆధ్వర్యంలో భారీ నిర్మాణ పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేయడం సరికాదని పర్యావరణవేత్తలు అన్నారు. బుధవారం ప్రజా కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహం నిర్వహించారు. పర్యావరణవేత్తలు సాగర్ ధార, లుబానా, ప్రొఫెసర్ వెంకటదాస్, శరత్, కొండలరావు, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ తదితరులు హాజరై మాట్లాడుతూ మూసీ అంటే జీవనది అని.. ప్రజల నది అని అన్నారు. మూసీలోకి ఎలాంటి కాలుష్యం రాకుండా అరికట్టేందుకు రెండేండ్లుగా ఎలాంటి చర్యలు చేపట్టని ప్రభుత్వం..

వేల కోట్ల రూపాయలతో మూసీ పునరుజ్జీవం పేరిట ప్రభుత్వ స్థలాలు, నిధులను మూసీ నదిని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఉపయోగించడమేనని ఆరోపించారు. మూసీ నది చుట్టూ ఉన్న వేలాది మంది ప్రజల ఇండ్లను తొలగించి ఎవరి ప్రయోజనం కోసం చేస్తున్నారని వారు ప్రశ్నించారు.



భూసేకరణ చట్టం 2013 ప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జీవోలతో ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లాలని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు.



## నూతన వధూ వరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్

**దేవరకొండ ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య):-**

నేరడ గొమ్మ మండలం లోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మెగావత్ తండ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య మాజీ సర్పంచ్ వెంకటేష్ బొల్లారం మాజీ సర్పంచ్ లాల్ సింగ్.నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పేదరికం అడ్డు కాదు అని నిరూపించిన ఐతరాజు సౌజన్య

**దేవరకొండ ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య):-**



నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలో నిరుపేద కుటుంబంలో పుట్టి ఆహోర్నిశలు కష్టపడి చదువుతూ గొర్ల కాపరిగా పనిచేస్తూ తన పిల్లలను మంచి చదువులు చదువుకొని మంచిగా ఎదగాలని కూలీ పని చేస్తూ తన పిల్లల చదివే మాకు జీవితం అనుకుని ఐతరాజు సైదులు, రాధిక గార్ల కుమార్తె ఐతరాజు సౌజన్య పదవ తరగతిలో 462 మార్కులతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పీఏ పల్లి చదివి మంచి మార్కులు సాధించినందుకు ఆమె తల్లిదండ్రులు చింతకుంట్ల గ్రామ ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు పై చదువులు మంచి మార్గం ఎంచుకొని ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు

## మైక్రో ఫైనాన్స్ బాదితులకు ప్రభుత్వం ,పోలీసు యంత్రాంగం అండగా ఉండాలి

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 29 (వార్తా వేదిక సూర్య )**



మైక్రో ఫైనాన్స్ రూపంలో మోసం చేసిన ప్రతి ఒక్కరినీ వదిలిపెట్టకుండా వారినుండి బాధితులకు మొత్తం డబ్బులు తిరిగి ఇప్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు

పాలకూరి రవిగౌడ్ అన్నారు. అలాగే వారిని కటినంగా శిక్షించే వరకు ప్రభుత్వం,పోలీస్ యంత్రాంగం బాధితుల పక్షాన నిలబడాలని ఆయన కోరారు. మైక్రో ఫైనాన్స్ బాదితులు బాగుపడతామనే ఆశతో అప్పులు తీసుకొచ్చి,ఉన్న బంగారం ,వ్యవసాయ భూములను తాకట్టుపెట్టీ తీసుకువచ్చిన డబ్బులను అనేకమంది గిరిజన సోదరులు మైక్రో ఫైనాన్స్ లో డబ్బులు పెట్టీ నష్టపోయారన్నారు. స్థానిక ఈ విషయం పట్ల సీరియస్ గా తీసుకోవాలి, బాధితుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీలు కూడా వారికి అండగా ఉండాలని కోరారు.




## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బి .ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

**దేవరకొండ ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య ):-**

చందంపేట మండలం పొల్లేపల్లి గెట్ వద్ద ధనలక్ష్మి పంక్షన్ హాల్ లో జరిగిన మేకల మల్లేష్ యాదవ్ - విజయ ల కుమారులు రోహన్ - రోహిత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ చిన్నారులను ఆశీర్వదించారు ఆయన వెంట పార్టీ నాయకులు గోసుల శివ , ఉపసర్పంచ్ జబ్బు , రవి,శ్రీశైలం యాదవ్ , శేఖర్ , తిరుపతి రావు, అంజి , నేనావత్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ నియోజకవర్గం నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్


**దేవరకొండ ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య)**



జూలూరి గిరి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో దేవరకొండ పట్టణం లో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నేరేడుగుమ్ము మండల అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య చెన్న నాయక్ భరత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్


**దేవరకొండ ఏప్రిల్ 29 ( వార్తా వేదిక సూర్య ):-**



చందంపేట మండలం పొల్లేపల్లి గెట్ వద్ద ధనలక్ష్మి పంక్షన్ హాల్ లో జరిగిన మేకల మల్లేష్ - విజయ ల కుమారులు రోహన్ - రోహిత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ఆశీర్వదించారు

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఏప్రిల్ 29 ( వార్తా వేదిక సూర్య):-**



దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన ( ఆర్ టీ సి )జబ్బు వెంకటయ్య యాదవ్ యాదమ్మ ల కుమారుడు

శివప్రసాద్ యాదవ్-సంధ్య వివాహ వేడుకల్లో భాగంగా కొండమల్లేపల్లి పట్టణంలోని నల్గొండ రోడ్డు విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ జరిగిన వివాహ వేడుకలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల రవికుమార్ యాదవ్, రావుల వెంకటేశ్వర్లు,పులిపాటి సన్నీ,గుండాల వెంకట్ యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఒక్క వాగుపై 19 రీచ్‌లు

కాంగ్రెస్ పాలనలో ఇష్టారీతిన పర్మిషన్లు
ఇసుకను కొల్లగొడుతున్న మా'రీచు'లు
వాగుల్లో రీచ్‌ల పేరిట అక్రమ తరలింపు
మన ఇసుక వాహనం' పథకం ఊతం
నిబంధనలు అసలే పాటించని వైనం
కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 39 చోట్ల.. సిద్దిపేట జిల్లాలో 28 చోట్ల ఇసుక రీచ్‌లు
మోయతుమ్మెద వాగుపైనే 19 ఏర్పాటు
వట్టిపోతున్న వాగులు.. రైతుల్లో గుబులు
రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అన్నదాతల ఆగ్రహం
కత్తుల శ్రీనివాస్‌రెడ్డి



సిద్ధిపేట, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య ):
వాగులను ఇసుక దొంగలు చెరబడుతున్నారు. 'మన ఇసుక వాహనం' పేరిట దొరల్లాగా చెలరేగిపోతున్నారు. నామమాత్రపు అనుమతులు పొంది ఇష్టారీతిన ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అనేక వాగుల్లో మునుపెన్నడూ లేని రీతిలో ఇసుక రీచ్‌లు ఏర్పాటయ్యాయి. ఒక్క సిద్దిపేట జిల్లాలోని వివిధ వాగులపై దాదాపు 28 ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇచ్చారు. స్థానిక అవసరాల మాటున భారీగా ఇసుక అక్రమ దందా మొదలైంది. పగలు, రాత్రులు అనే తేడా లేకుండా ఇసుక తోడేస్తుండటంతో వాగులన్నీ వట్టిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాకు మోయతుమ్మెద పెద్ద వాగే దిక్కు. ఈ వాగు చేర్యాల, ధూళిమిట్ట, నంగునూరు, కోహెడ మండలాల మీదుగా ప్రవహిస్తుంది. ఇదేవాగుపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విరివిగా చెక్ డ్యామ్‌లు నిర్మించింది. ఫలితంగా భూగర్భజలాలు గణనీయంగా పెరిగి పంటలసాగు విస్తీర్ణం పెరిగింది.

**పల్లెల్లో కాంగ్రెస్ సర్కార్ చిచ్చు**

పచ్చని పంటలతో కళకళలాడుతున్న మోయతుమ్మెద పెద్ద వాగు పరీవాహక గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిచ్చు పెట్టింది. ఈ వాగుపైనే ఎన్నడూ లేనిది కొత్తగా 19 ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇచ్చింది. అక్కెనపల్లి, ఆకునూరు, అర్జున్‌పట్ల, భైరాన్‌పల్లి, ధూళిమిట్ట, దొమ్మాట. గాగిళ్లాపూర్, కమలాయపల్లి, ఖాతా, కూరెళ్ల, జాలపల్లి, నంగునూరు, పోరెడ్డిపల్లి, రామచంద్రాపూర్, తాడూరు, తంగళ్లపల్లి, తోటపల్లి, వరికోలు, వింజపల్లి గ్రామాలతోపాటు చిన్నవాగుల వద్ద సైతం వెబ్‌సైట్‌లో ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇవ్వడం అభ్యంతరాలకు దారితీసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ 39 చోట్ల వాగులపై అనుమతులు మంజూరుచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. ఫలితంగా ఆయా వాగులన్నీ మళ్లీ గుల్లవుతున్నాయి. ఎక్కడికక్కడ వట్టిపోయి జలరాశులు మాయమవుతున్నాయి.

**'మన ఇసుక వాహనం' పేరిట ఇష్టారాజ్యం**

ఇటీవల స్థానిక గృహ, ఇతర నిర్మాణ పనుల కోసం ఇసుక కొరత నివారణ పేరిట ప్రభుత్వం 'మన ఇసుక వాహనం' విధానాన్ని తీసుకొచ్చింది. స్థానిక వాగుల్లో ఇసుక తవ్వకాలకు యథేచ్ఛగా అనుమతులు ఇస్తున్నది. ఇసుక అవసరాలున్న స్థానికులు వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకుంటారు. నిర్ణీత ఫీజు చెల్లించి నిర్దేశిత రీచ్ పాయింట్ నుంచి ఇసుకను తీసుకెళ్లాల్సి ఉంటుంది. అక్కడి వరకు బాగానే ఉన్నది. కానీ స్థానికం పేరిట ఇప్పుడు బాహాటంగానే ఇసుక అక్రమ దందా కొనసాగుతున్నది. స్థానికుల పేరిట ఇసుకను బుక్ చేసుకుంటూ అక్రమంగా ఇతర దూర ప్రాంతాలకు దానిని తరలిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ ఇసుకకు అనుమతి పొంది 10కిపైగా ట్రాక్టర్లలో ఇసుకను ఆయా వాగుల నుంచి తోడేస్తున్నారు. అనుమతులపై సరైన పర్యవేక్షణ లేక ఈ ఇసుక అక్రమ దందా సాగుతున్నదని బాధిత గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇలాంటి ఇసుక అక్రమ దందాను అరికట్టాలని కోరుతూ మోయతుమ్మెద గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానాలు చేసి కలెక్టర్ నుంచి మండల స్థాయి అధికారుల వరకూ వినతిపత్రాలను సమర్పించింది.

**ప్రమాదంలో వాగుల భవితవ్యం**

నిరంతరం అడ్డూఅదుపు లేకుండా ఇసుకను తోడుతుండటంతో భూగర్భజలాలు అడుగంటి రాష్ట్రంలో పలు వాగుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. సాగు, తాగునీటికి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. చెక్‌డ్యామ్‌ల సమీపంలో ఇష్టారీతిన ఇసుకను తొలగిస్తే దాని నిర్మాణంపై తీవ్ర ప్రభావం చూపి, చెక్‌డ్యామ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని ఇరిగేషన్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల భూగర్భజలాలు పడిపోయి పంట భూములు దెబ్బతినడం, వంతెనలు కూలే ప్రమాదంతోపాటు వాగు మార్గం మారిపోవడం, పర్యావరణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు, పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారు. మోయతుమ్మెద వాగు భవిత కూడా ఇదేరీతిన దెబ్బతింటుందని పరిసర గ్రామాల ప్రజలు, ముఖ్యంగా రైతులు గుబులు చెందుతున్నారు. ఒకప్పుడు ఏడాది పొడవునా నీరు ఉండే బావులు ఇప్పుడు వేసవి రాకముందే ఎండిపోతున్నాయని, అది నేరుగా తాగునీటితోపాటు వ్యవసాయంపైనా ప్రభావం పడుతుందని చెప్తున్నారు.

**నిబంధనలు బేఖాతరు**

మైనింగ్, పర్యావరణ, భూగర్భ జలాల శాఖల అనుమతులతో పాటు గ్రామ పంచాయతీ/స్థానిక ప్రజలు, రైతుల అభిప్రాయాలు, జియాలజిస్టులు, ఇంజినీర్లు సైట్ సర్వే చేసి ఇసుక నిల్వలను అంచనా వేసి ఇచ్చిన నివేదిక ఆధారంగానే ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవాల్సి ఉంటుంది. వాగు పుట్టిన ప్రదేశం, అటవీ ప్రాంతాలు, వంతెనలు, చెక్‌డ్యామ్‌ల వద్ద, తాగునీటి ప్రాజెక్టుల పరిసరాలు, వరద ప్రమాద ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు. చెక్‌డ్యామ్ నిర్మాణ ప్రదేశం నుంచి సుమారు 500 మీటర్ల వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు. ఈ నిబంధనలను పాటించకుండానే రెవెన్యూ అధికారులు ఇష్టారీతిన ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నారు. వాడుకలో ఉన్న చెక్‌డ్యామ్‌లు, పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు పర్యావరణ అనుమతులు అవసరం లేదనే నిబంధన సాకుతో అధికార పార్టీ నేతల అండదండలతో ఇసుక మాఫియా ఇష్టారీతిన చెలరేగిపోతున్నదని ఇరిగేషన్ శాఖ అధికారులు, సామాజిక, పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



## పదిలో హైదరాబాద్ అట్టర్ ఫ్లాప్

**89.23 శాతంతో చివరి స్థానం**

సిటీబ్యూరో : పదో తరగతి ఫలితాల్లో హైదరాబాద్ అట్టర్‌ఫ్లాప్ అయింది. రాష్ట్రంలో ఎప్పటిలాగానే 89.23 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. 33వ స్థానానికి పడిపోయింది. 74,099 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 66,115 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా, బాలికల ఉత్తీర్ణత శాతం 91.4 ఉండగా బాలుర ఉత్తీర్ణత శాతం 86.95గా నమోదైంది. 4730 మంది బాలురు, 3,254 మంది బాలికలు ఫెయిల్ అయ్యారు. మూడేండ్ల నుంచి హైదరాబాద్ పది ఫలితాల్లో వెనకబడుతున్నది. ఈసారైనా ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని ఆశించిన విద్యాశాఖ అధికారులకు భంగపాటు తప్పలేదు.

## కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్

**సీఎంకు హరీశ్‌రావు బహిరంగ లేఖ**

హైదరాబాద్, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య ) :



ఎన్నికలప్పుడు వరంగల్‌లో కాంగ్రెస్ చేసిన రైతు డిక్లరేషన్ పెద్ద బోగస్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాలు పేరిట తరుగు తీస్తే తోలు తీస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి.. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం కుప్పలుతెప్పలుగా వస్తున్నా, ఇంకా కొనుగోళ్లు ఎందుకు మొదలుపెట్టలేదని ప్రశ్నించారు. మిల్లుల వద్ద కూడా బస్తాకు కిలో, రెండు కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. రైతులు ఎండకు మలమలా మాడిపోతున్నా.. ప్రభుత్వానికి సోయి లేదా? అని నిలదీశారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ వెంటనే ధాన్యం డబ్బులతో పాటే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఀశీబతీఱర్‌ణవర్‌ఱఅఫ్‌ఱశీఅం

**సర్కార్ పాపం.. రైతులకు శాపం**

కొనుగోలు కేంద్రాల వద్ద పొద్దు తిరుగుడు పువ్వు రైతుల 20 రోజులుగా పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు గట్టిగా నిలదీశారు. కేంద్రం పావు వంతు మాత్రమే కొనుగోలు చేసిందని, మిగతా 1.20 లక్షల క్వింటాళ్లను రాష్ట్ర ప్రభుత్వమే బేషరతుగా కొనాలని డిమాండ్ చేశారు. శనగ రైతుల పాలిట సర్కార్ విధానాలు శనిలా మారాయన్నారు.

**మద్దతు ధర లేక జొన్న రైతులకు నష్టం**

జొన్న కొనుగోలు ఇంకెప్పుడు ఏర్పాటుచేస్తారని హరీశ్‌రావు నిలదీశారు. కనీస మద్దతు ధర రూ. 3,371 ఉంటే, కేవలం రూ.2,500కే ప్రైవేట్‌కు అమ్ముకుంటూ రైతులు నష్టపోతున్నారని ధ్వజమెత్తారు. ఎకరాకు 26.50 క్వింటాల్లే కొంటామనే నిబంధనను సడలించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు 30 నుంచి 40క్వింటాళ్ల మకజొన్న పండితే మిగతా పంటను రైతులు ఎకడ అమ్ముకోవాలి? అని ప్రశ్నించారు. తక్షణమే అన్ని పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, లేకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అలుపెరుగని పోరాడుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు.

## సీనియర్ జర్నలిస్ట్ భానుమూర్తి కన్నుమూత

హైదరాబాద్, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య ):



ప్రము ఖ పాత్రికేయుడు తెలిదేవర భానుమూర్తి (73) కన్నుమూశారు. కొద్దిరోజులుగా పరిస్థితి విషమించిందని, బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. తెలంగాణ మాండలిక శోభను అక్షరాల్లో నింపి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారు. ఆయన మరణం సాహిత్య, మీడియా వర్గాల్లో విషాదం నింపింది. ఆయన మాటలో, నవ్వులో, నడవడికలో తెలంగాణ స్ఫూర్తి కనిపించేదని సహచరులు చెప్తుంటారు. 1953 జనవరి 16న భువనగిరిలో జన్మించిన భానుమూర్తి యాదగిరిగుట్ట, ఆర్మూర్‌లో చదువుకొని, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తిచేశారు. 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

# రైతుల పక్షాన హరీశ్‌రావు న్యాయపోరాటం

మాటతప్పిన కాంగ్రెస్ సర్కార్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలు
సిద్దిపేటలో 22,849 మందికి ఇప్పటికీ రుణమాఫీ కాలేదు
సీఎంకు లేఖ రాసినా స్పందన లేదు
ప్రభుత్వ తీరుతోనే హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది : హరీశ్‌రావు



సిద్దిపేట, ఏప్రిల్ 29: రైతులకు పంట రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మరీ మాట తప్పిన రేవంత్ సరార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు న్యాయపోరాటం చేస్తున్నారు. రుణమాఫీ జరుగక రైతులు పడుతున్న కష్టాలు, కన్నీళ్లను చూసి చలించిపోయిన హరీశ్‌రావు.. వారి పక్షాన హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో పంట రుణమాఫీకి అర్హులైన రైతులు 43,363 మంది ఉన్నారు. వీరిలో 20,514 మంది రుణమాఫీ ప్రయోజనం పొందారు. మిగిలిన 22,849 మంది రైతులు పంట రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. సిద్దిపేట నియోజకవర్గం లో 47% మంది రైతులకు రుణమాఫీ వర్తింపజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే హరీశ్‌రావు పలుసార్లు సీఎం, మంత్రులు, యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. కానీ, పట్టించుకోక పోవడంతో హైకోర్టును ఆశ్రయించారు.

**మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డి**

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఆపై రుణం ఉన్న రైతులు ఆ మొత్తాన్ని చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని షర తు విధించింది. ఈ మాట నమ్మి ఎంతోమంది రైతులు అప్పులు చేసి, వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి మరీ ఆమొత్తాన్ని చెల్లించారు. కానీ సర్కార్ నిధులు విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నది.

**హైకోర్టులో పిటిషన్ వేశా: హరీశ్‌రావు**

సిద్దిపేట నియోజకవర్గంలోని వేలాది మంది రైతుల కష్టాలను పరిగణనలోకి తీసుకుని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద హైకోర్టును ఆశ్రయించానని స్థానిక ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు పడుతున్న ఇబ్బందులను కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్టు పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో వెంటనే రుణమాఫీ సొమ్ము జమ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశానని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, అర్హులైన 22,849 మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేయాలని కోరారు.

## ఇంత దారుణమా!

తన పీఆర్వో అంతిమయాత్రకు హాజరుకాని భట్టి
డ్యూటీలో ఉండగానే గుండెపోటుకు గురైన మధుసూదన్
మృతదేహాన్ని కూడా సందర్శించని డిప్యూటీ సీఎం
ఇద్దరి మధ్య దాదాపు ఇరవై ఏండ్ల అనుబంధం
కాంగ్రెస్, జర్నలిస్టు వర్గాల్లో విస్మయం

హైదరాబాద్, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య ):
ఇటీవల మృతి చెందిన తన పీఆర్వో మధుసూదన్ అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నేతలు, రాజకీయ వర్గాలు, జర్నలిస్టు వర్గాలు భట్టి విక్రమార్క తీరుపై విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. భట్టి విక్రమార్క వద్ద సీపీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్న మధుసూదన్ సోమవారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతిపై పలువురు రాజకీయ నేతలు, జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. సాధారణంగా ఎవరైనా దగ్గరి బంధువులో, స్నేహితుల్లో మృతి చెందినప్పుడు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించడం సర్వసాధారణం. కానీ, మధుసూదన్ విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుకు గురైనప్పటికీ, భట్టి విక్రమార్క మాత్రం ఆయనకు నివాళి అర్పించేందుకు వెళ్లలేదు. ఀశీబతీఱర్‌ణవర్‌ఱఅఫ్‌ఱశీఅం

ఆ మరుసటి రోజు మిర్యాలగూడలో జరిగిన అంత్యక్రియలకు సైతం హాజరుకాలేదు. మధు అంత్యక్రియలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై రూ.5 లక్షల సాయం అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు సైతం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కానీ, అంత్యక్రియలకు భట్టి పేషీ నుంచి ఒక్కరు కూడా హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. మధుసూదన్‌కు, భట్టికి దాదాపు 20 ఏండ్ల నుంచి అనుబంధం ఉన్నది. ఖ మ్మం జిల్లాలో జర్నలిస్టుగా ఉన్న సమయం నుంచీ ఆయనకు భట్టితో అనుబంధం కొనసాగుతున్నది. గతంలో సీఎల్పీ నేతగా భట్టి నిర్వహించిన ప్రజాయాత్రలోనూ మధుసూదన్ వెన్నంటి ఉన్నారు. పీఆర్వోగా కూడా ఉదయం నుంచి భట్టి వెంటే ఉంటారు. అంతగా అనుబంధం ఉన్నప్పటికీ ఆఖరిచూపునకు భట్టి హాజరుకాకపోవడమే చర్చనీయాంశంగా మా రింది. 'మరీ.. ఇంత దారుణమా?' అని మధుసూదన్ సన్నిహిత వర్గాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి.

## పీఏసీఎస్‌ల రద్దు

చెల్లదు పాత సొసైటీలను కొనసాగించాల్సిందే
ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాలు
రేవంత్ సర్కార్‌కు ఎదురుదెబ్బ
కేటీఆర్‌కు ప్యాక్స్ అధ్యక్షుల కృతజ్ఞతలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య ) :
రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రభుత్వం పాలనాధికారులను, నామినేటెడ్ పాలకవర్గాలను నియమించడం సరికాదని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నాలుగు నెలల అవిశ్రాంత పోరాటం ఫలితంగా బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పీఏసీఎస్ చైర్మన్లకు శుభవార్త చెప్పింది. 2025 ఫిబ్రవరి 14న ఏ పాలకవర్గాలైతే ఎక్స్‌టెన్షన్ తీసుకున్నాయో అవన్నీ తిరిగి పదవీ బాధ్యతలు చేపట్టాలని తీర్పు వెలువరించింది. పీఏసీఎస్ పాలకవర్గాలను రద్దు చేస్తూ, వాటి స్థానంలో పర్సన్ ఇన్‌చార్జులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం జారీ చేసిన 597 జీవోను ప్రభుత్వమే ఉపసంహరించుకోవడంతో పాలకవర్గాలు తిరిగి బాధ్యతలు చేపట్టడానికి మార్గం సుగమమైంది. హైకోర్టులో సహకార సంఘాల తరఫున పోరాటం చేసిన న్యాయవాది నెలవెల్లి అశోక్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించారు.

# సహకార సంఘాలపై రాజకీయ పడగ

**నామినేటెడ్ పద్ధతిలో పదవుల భర్తీపై సర్వత్రా విమర్శలు**

**అధికార కాంగ్రెస్ పార్టీ నేతలకే పగ్గాలు**

**అన్నదాత గోస ఇక అరణ్యరోదనే..**

**నిర్మల్ జిల్లాలో 17 సహకార సంఘాలు**

నిర్మల్, ఏప్రిల్ 29( వార్త వేదిక సూర్య ) :
రైతుల సంక్షేమంతోపాటు వారి భాగస్వామ్యంతో ఏర్పాటైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్) లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటివరకు పీఏసీఎస్‌లు కేవలం ఆ సంఘాల పరిధిలోని రైతులతో కొనసాగుతూ వస్తున్నాయి. ఈ సంఘాల పాలకవర్గాలను ప్రజాస్వామ్య పద్ధతిలో సభ్యత్వం ఉన్న రైతులు కలిసి ఎన్నుకొనేవారు. పాలకవర్గాల కాలపరిమితి ఐదేళ్ల పాటు ఉండేది. కాలపరిమితి ముగిసిన అనంతరం సహకార శాఖ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసేది. 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చివరిసారిగా ఎన్నికలు నిర్వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025లో సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా, రెండుసార్లు పాత పాలకవర్గాల గడువును పొడిగించింది.
గత డిసెంబర్‌లో సొసైటీల పాలకవర్గాలు పూర్తిగా రద్దు చేసి, ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. ఈ నేపథ్యంలో తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల పదవులు కట్టబెట్టేందుకు ప్రణాళికలు వేస్తున్నది. ఇందులో భాగంగా ఇటీవల నిర్వహించిన కేబినెట్ సమావేశంలో నామినేటెడ్ విధానానికే మొగ్గు చూపుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. అయితే ఈ విధానం ద్వారా సొసైటీల్లో రైతుల భాగస్వామ్యం తగ్గుతుందన్న అభిప్రాయలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ పద్ధతిలో కేవలం అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతలు సూచించిన వారికే చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులు దక్కే అవకాశం ఉంది.

**రైతులే చైర్మన్లు, డైరెక్టర్లుగా..**

నిర్మల్ జిల్లాలో 17 పీఏసీఎస్‌లు ఉన్నాయి. సాధారణంగా ఒక్కో సొసైటీ పరిధిలో ఉన్న రైతుల సంఖ్యను బట్టి.. గ్రామాలవారీగా 13 భాగాలుగా విభజించి టీసీ(టెరెటోరియల్ కాన్సెన్సీ)లకు ఎన్నికలు నిర్వహిస్తారు. అలా ఎన్నికైన టీసీ మెంబర్లలో ఒకరిని మిగతా సభ్యులు కలిసి చైర్మన్‌గా ఎన్నుకుంటారు. ఇప్పటివరకు కొనసాగిన ఈ పద్ధతి ద్వారా గ్రామాల్లోని పీఏసీఎస్‌ల్లో రైతులే చైన్మన్‌తోపాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా కొనసాగేవారు. ఈ సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లంతా స్వయంగా రైతులే కావడంతో వ్యవసాయానికి సంబంధించిన కార్యకలాపాలు పకడ్బందీగా పర్యవేక్షించేవారు. ముఖ్యంగా ఎరువులు, విత్తనా లు, వ్యవసాయ రుణాల పంపిణీతోపాటు, సబ్సిడీపై రైతులకు యంత్ర పరికారాలు అం దజేస్తుంటారు. ప్రతి సీజన్‌లో మొక్క జొన్న, ధాన్యం కొనుగోళ్ల బాధ్యతలు సొసైటీలే నిర్వర్తిస్తున్నాయి.
వ్యవసాయ రుణాల ప్రక్రియను కూడా సహకార సంఘాలే పర్యవేక్షిస్తుండడంతో వీటికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. గత కొన్నేళ్ల నుంచి ప్రస్తుతం ఉన్న సహకార వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం సంఘాల అస్థిత్వాన్ని ప్రశ్నార్థకం చేసే దిశగా అడుగులు వేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఇక నుంచి సంఘాల పాలకవర్గాలను ప్రత్యక్ష ఓటింగ్ పద్ధతితో కాకుండా రైతుల భాగస్వామ్యం లేకుండానే నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేయనుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోబోతున్న తాజా నిర్ణయాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆయా సంఘాల పరిధిలో సభ్యులుగా ఉన్న రైతులు సర్కారు నిర్ణయాన్ని వ్యతిరేకించేందు కోసం సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు కొనసాగిన పాలకవార్గాల ఎన్నిక పద్ధతిలోనే రాబోయే రోజుల్లో కూడా ఇదే తరహాలో కొనసాగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**రైతుల్లో పెరిగిన వ్యతిరేకత కారణంగానే..**

రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో సాధారణ ప్రజలే కాకుండా రైతులు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారు. హామీలు నెరవేర్చకపోవడం, నిధుల కొరత పేరిట అభివృద్ధి నిలిచిపోవడం, రుణమాఫీ సక్రమంగా అమలు చేయకపోవడం, సకాలంలో రైతు భరోసా అందజేయకపోవడం, కొత్త రుణాల పంపిణీలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రైతుల్లో పెరిగిపోయిన ఆగ్రహం, అసంతృప్తిని పసిగట్టిన ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికల లక్ష్యాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిగితే పరాభవం తప్పదనే నిర్ధారణకు వచ్చింది. దీంతో నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేసేందుకు ఇటీవల నిర్వహించిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించింది.

**రైతులకు అన్యాయం..**

నామినేటెడ్ పద్ధతిలో పదవులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కట్టబెడితే రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి సొసైటీ పదవుల్లో ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది. అలాగే సొసైటీ గురించి కనీస అవగాహన ఉండాలి. నామినేటెడ్ పద్ధతిలో నియమిస్తే సొసైటీల్లో రైతుల భాగస్వామ్యం లేకుండా పోతుంది. కేవలం రాజకీయ ఎంప్లాయ్‌మెంట్ కోసమే సీఎం రేవంత్‌రెడ్డి ఈ పద్ధతిని తెస్తున్నరు. పదవుల కోసం అవగాహన లేని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సొసైటీలను అప్పగిస్తే రైతులకు తీవ్రనష్టం జరుగుతుంది. కేసీఆర్ పదేళ్లపాలనలో సొసైటీలు బలోపేతం అయినయ్. ప్రతి సీజన్‌కు ముందే పక్కా ప్రణాళికలతో రైతులు పండించిన మక్క లు, వడ్ల కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించి సొసైటీలను లాభాల బాట పట్టించినం. అలాంటి సొసైటీల్లో రైతుల ప్రమేయం లేకుండా అవగాహన లేని అనామకులకు పదవులు కట్టబెడితే రైతులకు అన్యాయం జరుగుతుంది. చంద్రబాబు శిష్యుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి అక్కడి విధానాన్ని ఇక్కడ రుద్దుతామంటే కుదరదు. ఈ నామినేటెడ్ విధాన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంఉపసంహరించుకోకుంటే ఆందోళనకు దిగుతం.

**-- మార జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్, మంజులాపూర్.**

# నాగర్‌కర్నూల్‌లో మక్క రైతుల కన్నెర్ర

**కొనుగోలులో జాప్యంపై ఆగ్రహం**

**రైతుల సమస్యలను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి**

**వెంటనే రైతులతో కలిసి ధాన్యం ట్రాక్టర్‌తో కలెక్టరేట్ ముట్టడి**

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 29: మక్క రైతులు మరోసారి కన్నెర్ర చేశారు. కొనుగోలులో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ రోడ్డెక్కారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత నాగం శశిధర్‌రెడ్డి మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని బుధవారం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. మూడు వారాలుగా జరుగుతున్న అన్యాయాన్ని పలువురు రైతులు మాజీ ఎమ్మెల్యే మర్రికి వివరిస్తూ కంటతడి పెట్టారు. గన్నీ బ్యాగులు ఇవ్వడం లేదని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించకుండా తమనే కాపలా పెడుతున్నారని, బస్తాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. రైతు సమస్యలను విని చలించిన మర్రి వారితో కలిసి సమీపంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. ప్రభుత్వం



నిర్లక్ష్యంతో మక్కలను కొనుగోలు చేయడంలేదని, దీంతో వర్షానికి తడిచి ముద్దయిందని, తడిచిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. గంటసేపు ఆందోళన కొనసాగడంతో వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి.

**కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్తత**

ధర్నా చేస్తున్న చోటుకు కలెక్టర్ రాకపోవడంతో రైతులు, బీఆర్ఎస్ నాయకులు మక్కల లోడ్‌తో ఉన్న ట్రాక్టర్‌తో కలెక్టర్‌కు ర్యాలీగా చేరుకున్నారు. కలెక్టర్‌ను కలిసేందుకు వెళు తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి, నాయకులు, రైతులను డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. 'మా బాధలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్దామనుకుంటే అడ్డుకుంటారా?' అంటూ గేటును తోసుకుంటూ లోపలికి వెళ్లారు. మర్రి జనార్దన్‌రెడ్డితోపాటు పలువురు లోపలికి వెళ్లి మూడు వారాలుగా రైతులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌కు వివరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మూడ్రోజుల్లో మార్కెట్‌లో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసేలా చూస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి ఆత్మహత్యాయత్నం

**కొనుగోళ్లకు రైతుల ఒత్తిడి**

**మిల్లర్ల వేధింపులు.. సర్కార్ మౌనం**

**నా ఆత్మహత్యతోనైనా కొనుగోళ్లు సాగాలి**

**పురుగుమందు తాగుతూ సెల్ఫీ వీడియో**

**నల్లగొండ జిల్లా బచ్చన్నగూడెంలో ఘటన**

నల్లగొండ ఏప్రిల్ 29: ( వార్త వేదిక సూర్య )
ఒకవైపు కొనుగోళ్లు సాగక పేరుకుపోయిన ధాన్యపు రాశులు.. మరోవైపు ధాన్యం అన్‌లోడ్ చేయకుండా మిల్లర్ల వేధింపులు.. దిక్కుతోచని స్థితిలో నల్లగొండ జిల్లాలో ధాన్యం సేకరణ కేంద్రం ఇన్‌చార్జి ఆత్మహత్యకు యత్నించాడు. తన చావుతోనైనా వడ్ల కొనుగోళ్లు సజావుగా సాగాలని కోరుతూ ఆత్మహత్యాయత్నానికి ముందు ఆయన తీసుకున్న సెల్ఫీ వీడియో వైరల్‌గా మారింది. పురుగు మందు తాగిన కనగల్ మండలం బచ్చన్నగూడెం పీఏసీఎస్ ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ఇన్‌చార్జి కొప్పుల సైదులు పరిస్థితి ఉన్నది. నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే బచ్చన్నగూడెంలో గత కొన్నిరోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. రైతులు నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకోవడం లేదు. బీగ్రేడ్ అంటూ ధాన్యాన్ని తిప్పిపంపుతుండటం, మరోవైపు రైతులు పంట కొనుగోలు చేయాలంటూ డిమాండ్ చేస్తుండటంతో సైదులుపై తీవ్ర ఒత్తిడికి గురయ్యారు.
'కొనుగోలు కేంద్రాల్లో అనేక సమస్యలున్నయ్. ఎక్కడికక్కడ వడ్ల రాశులు పేరుకుపోయినయ్. రైతులు కొనుగోళ్లు చేయాలని అడుగుతున్నరు. కొన్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకోవడం లేదు. రవాణా సమస్యలూ ఉన్నాయి. నిన్న పంపిన రెండు లారీల ధాన్యాన్ని నాణ్యత లేదంటూ మిల్లర్లు తిప్పి పంపారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. రైతులతో సమన్వయం చేసుకోవాలని అంటున్నారే తప్ప ధాన్యం దిగుమతి సమస్య గురించి మాట్లాడటమే లేదు. నా చావుతోనైనా కొనుగోళ్లు సజావుగా సాగాలి' అంటూ సెల్ఫీ వీడియోలో పేర్కొన్న అనంతరం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సైదులును స్థానిక రైతులు వెంటనే నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

**సైదులుకు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పరామర్శ**

నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న సైదులును నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు.



ఆయన కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ధాన్యం కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నదని భూపాల్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విమర్శించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులైనా ధాన్యం కొనేదిక్క లేదని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు.

**రైతులను వంచించిన సర్కార్ రైతు కిశోర్‌రావు ఆవేదన**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందంటూ ఆదిలాబాద్ జిల్లాలో ఓ రైతు ఆందోళన బాటపట్టాడు. తలమడుగుకు చెందిన కిశోర్‌రావు కలెక్టరేట్ ఎదుట దీక్షకు దిగాడు. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డితోపాటు ఇతర నాయకులు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు.

# ఓటర్ల తొలగింపు @7.85 కోట్లు

**'సర్' ద్వారా తొలగించిన ఓటర్ల సంఖ్య ఇది**

**బీహార్‌తో పాటు మరో 12 రాష్ట్రాల్లో పూర్తి**

**మొత్తం ఓట్లలో 10% కంటే ఎక్కువ డిలీట్**

**మరణాలు, వలసలే కారణమని ఈసీ వెల్లడి**

(స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య ):



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-సర్) దేశవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్నది. అక్రమ ఓట్లను తొలగించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం (ఈసీ) సర్‌ను చేపట్టింది. తొలి దఫాలో బీహార్, రెండో దఫాలో భాగంగా మరో 12 రాష్ట్రాలు, యూటీల్లో సర్ ప్రక్రియ పూర్తైంది. ఈ రెండు దఫాల్లో 7.85 కోట్ల ఓటర్లను తొలగించినట్టు ఈసీ వర్గాలు వెల్లడించాయి. అయితే, బీజేపీకి రాజకీయంగా ఇబ్బందికరంగా కనిపించే ప్రాంతాల్లోనే ఓట్ల తొలగింపు ఎక్కువగా జరుగుతున్నట్టు ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ఎశీబతీఅర్-ఐవర్‌అఖ్‌ఐశీఅం

10 శాతం కంటే ఎక్కువగా

నిరుడు బీహార్‌లో, ఇటీవల 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో (యూటీ) సర్ ప్రక్రియను పూర్తి చేశారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించగా.. రెండో దఫాలోని మిగతా రాష్ట్రాల్లో మరో 7.2 కోట్ల మంది ఓటర్లను తొలగించారు. దీంతో సర్ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ తొలగించిన ఓటర్ల సంఖ్య 7.85 కోట్లకు చేరింది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న మొత్తం ఓటర్ల సంఖ్యతో పోలిస్తే, ఇది 10 శాతం కంటే ఎక్కువగా ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అత్యధికంగా యూపీలో 2.04 కోట్ల ఓట్లను (13.21 శాతం) తొలగించగా, బెంగాల్‌లో 95 లక్షల ఓట్లను (10.9 శాతం) తొలగించారు. ఇక, 'సర్' ప్రక్రియలో భాగంగా దాదాపు 2.21 కోట్ల మంది ఓటర్లు కొత్తగా చేరినట్టు ఈసీ తెలిపింది. 18 ఏండ్లు నిండిన వారందరికీ ఓటు హక్కును కల్పిస్తున్నట్టు వెల్లడించింది.

# పదో తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆదిలాబాద్ జిల్లా సొనాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నుంచి పదో తరగతి పరీక్షలకు హాజరైన 133 మంది విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు దేశ్‌ముఖ్ సచిన్ తెలిపారు.
సిరికొండ మండలంలోని రిమ్మ ఆశ్రమ పాఠశాల, నేరడిగొండ మండలంలోని జడ్పీహెచ్ఎస్ కుమారి, తేజాపూర్, వడూర్, వాంకితో పాటు టీడబ్ల్యూఆర్ఈఐఎస్ నేరడిగొండ, ఆశ్రమ ఉన్నత పాఠశాల కుంటాల(కే), లఖంపూర్, కొర్టికల్ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంద్రవెల్లి మండలంలో ఆశ్రమపాఠశాలలు అద్భుత ఫలితాలు నమోదు చేశాయి. ఇంద్రవెల్లి, పిట్టబొంగురం, వడగాం, కేస్లాపూర్, హీరాపూర్ కేజీబీవీ, మంత్నూర్‌లోని గురుకులం పాఠశాలల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. తలమడుగు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో 37 మంది విద్యార్థులు పరీక్ష రాసి శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌వో అర్చన తెలిపారు.
తాంసి మండలంలోని బండల్ నాగాపూర్ ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థినులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రిన్సిపాల్ అసుమతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. నిర్మల్‌లోని శాంతినగర్ కాలనీ గురుకుల పాఠశాల, నర్సాపూర్(జీ)లోని కేజీబీవీ, భైంసా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కేజీబీవీలో, ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జడ్పీఎస్ఎస్, కడెం మండలంలోని పాత మద్దిపడగ, కస్తూర్బా, నచ్చన్ఎల్లాపూర్ లోని సోషల్ వెల్ఫేర్, జీయర్ గురుకులం పాఠశాల, దస్తూరాబాద్ మండలంలోని మున్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో, నార్నూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు తెలిపారు.

# టెన్త్ లో 410 మార్కులు సాధించిన దానప్ప గారి గీత మాధురి



**మహేశ్వరం ఏప్రిల్ 29వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండల్ కేంద్రంలో గర్ల్స్ హై స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం గ్రామానికి చెందిన దానప్ప గారి గీత మాధురి, 410 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు , ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు చంద్రశేఖర్ సుమలత, మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించి విద్యా సంస్థకు గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు, ఇకముందు కాలేజీలలో కూడా ఉత్తమ ర్యాంకు తో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించి, అందరికీ ఆదర్శంగా నిలవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు,

# బెల్లి లలిత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మోత్కూరు, ఏప్రిల్ 29( వార్తా వేదిక సూర్య):** తెలంగాణ గాన కోకిల, మలిదశ ఉద్యమ నాయకురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బెల్లి లలిత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆమె 52వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వరాష్ట్ర తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లలిత తన కళారూపంలో ప్రజలను చైతన్యం పరిచిందన్నారు.1996లో భువనగిరి కేంద్రంగా దగా పడ్డ తెలంగాణ బహిరంగసభ పెట్టి గల్లి నుంచి ఢిల్లీ వరకు తెలంగాణ ఆకాంక్షను వినిపించిన బహుజన బిడ్డ బెల్లిలలిత సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానికులు లాదినేని సోమేశ్వర్, బాబురావు, గణేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), ఏప్రిల్ 29 వార్త వేదిక సూర్య :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం రోజు కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ డిఎస్పీ ప్రభాకర్ రెడ్డి,జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, ఇంజనీరింగ్, రవాణా అధికారులు ఈ సమీక్షా సమావేశం పాల్గొన్నారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్,స్పీడ్ లిమిట్,సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు, హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. విజయవాడ, వరంగల్ హైవే పై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ అవసరం ఉన్నచోట స్పీడ్ లిమిట్ బోర్డ్స్, లైటింగ్, భారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి అధికారి సరిత, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పరీక్ష ఏదైనా ఫలితాలలో అక్షర ప్రభంజనం





**మోత్కూరు, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య );** పదవ తరగతి 2025బిబి-2026 ఫలితాలలో అక్షర విద్యార్థులు రికార్డు సృష్టించారు,100% ఉత్తీర్ణతతో మండల ంలో ప్రైవేట్ పాఠశాలలో మండల టాపర్ గా నిలవడంతో పాటు జిల్లాలోనే ఎక్కువ మార్కులు సాధించిన "అక్షర". మోత్కూరు అక్షర విద్యార్థిని, విద్యార్థులు జిల్లాలోనే రికార్డ్ సృష్టించారు కే రాధ (579/600 ),డి.అర్చన (575/600 ) కే సాయి సూరజ్ (572/600), ఎస్ స్వాతిక (560/600) డి సాయినాథ్ (556/600), బి .సిరి (552/ 600), ఎస్ .సృజన (552/600) సాధించారు అక్షర డైరెక్టర్లు ఎం..రాజిరెడ్డి ఎం.శివాని ఉపాధ్యాయుల బృందం విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు..

# పదోతరతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలు మెరుగు

**మోత్కూరు, ఏప్రిల్ 29 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 (100% ) విద్యార్థులకు 10 మంది దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ 17 మందికి 17 మంది ( 100% ) దత్తప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 16 మందికి 16 మంది (100% ) మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 103 మందికి 101 మంది (98.06 శాతం) పాటిమట్ల జడ్పీహెచ్ఎస్ లో 19 మందికి 19 మంది ( 100% ) పొడిచేడు జడ్.పి.హెచ్.ఎస్ లో 8 మంది విద్యార్థులకు 7 మంది (87.50 శాతం) కేజీబీవీలో.... 43 మందికి 43 (100% ) టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ లో.... 49 మంది విద్యార్థులకు 49 (100%) ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి టి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రైవేట్బిపాఠశాలలో ఉత్తమ ఫలితాలు. .** మండలంలోని సేక్రెట్ హార్ట్ హైస్కూల్ 88 మంది విద్యార్థులకు 88 మంది (100% ) సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం 19 మందికి 19 (100% ) అక్షర ఉన్నత పాఠశాలలో 41 మందికి 41 మంది (100% ) సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల 52 మందికి 52 ( 100% ) లిటిల్ ఫ్లవర్ ఉన్నంత పాఠశాల 38 మందికి 38 ( 100% ) ఫలితాలు సాధించాయి.

# ఆడపడుచుకు పెళ్లికానుక అందజేత



**వలిగొండ: ఏప్రిల్ 29(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు రఘుపతి మౌనిక ల కుమార్తె శ్వేత సాయి వివాహం బుధవారం మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో జరగగా వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బిఆర్ఎస్ దాసిరెడ్డిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆడపడుచు పెళ్లి కానుకగా 10116 రూపాయలను వధూవరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ శ్రీనివాస్, దాసిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గోపి, మాజీ సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దంతూరి నరేష్ కుమార్ గౌడ్, పనుమటి మమతారెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కొమురెల్లి నాగిరెడ్డి, కొమురెల్లి పురుషోత్తం రెడ్డి, పనుమటి దామోదర్ రెడ్డి, పాశం పిచ్చిరెడ్డి, కునపురి చంద్రయ్య, గోధుమగడ్డి మల్లారెడ్డి, నారి ధర్మయ్య, నగేష్, అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ లో ఉత్తమ మార్కులు సాధించిన సిద్దు



**మహేశ్వరం : ఏప్రిల్ 29 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండల కేంద్రంలోని ఉన్నటువంటి గురుకుల హాస్టల్ లో చదువుతున్న సిద్దు, పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం గ్రామానికి చెందిన సిద్దు 361 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు , ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు నాగేష్, జ్యోతి, మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించి విద్యా సంస్థకు గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు, ఇకముందు కాలేజీలలో కూడా ఉత్తమ ర్యాంకు తో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించి, అందరికీ ఆదర్శంగా నిలవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు,

# పది ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన జనంపల్లి గురుకులం




**రామన్నపేట: ఏప్రిల్ 29(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారు. డి లాస్య 574/600, ఎన్ ఐశ్వర్య 573/600, డి వెన్నెల 573/600, కే నమ్రత 570/600 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ ఎస్ రాజా తెలిపారు.

# గ్రామ గ్రామాన "మేడే" ను ఘనంగా నిర్వహించాలి




**మోత్కూరు, ఏప్రిల్ 29 (వార్తా వేదిక సూర్య):** కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై కనివిప్పు కలిగించేలా కార్మికులు కర్షకులు ఐక్యంగా మండలంలోనీ అన్ని గ్రామాలలో మేడే ఉత్సవాలు నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మున్సిపల్ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సిపిఎం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 140 ఏళ్ల క్రితం కార్మికుల హక్కుల కోసం జరిగిన నిరసన ర్యాలీపై ప్రభుత్వం జరిపిన ధమనకాండ ఫలితంగా ప్రాణాలు కోల్పోయిన కార్మికుల రక్తం నుండి ఎర్రజెండా పుట్టిందని,ఈ ఎర్రజెండా నీడలోనే కార్మికులకు హక్కులు సాధించబడ్డాయని అన్నారు. అనేక పోరాటాల ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని, ఆ విదానాలకు వ్యతిరేకంగా హక్కుల రక్షణ కోసం కార్మికులు, కర్షకులు సమస్త ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. నేడు దేశంలో పెట్టుబడిదారులే రాజకీయ నాయకులుగా చలామణి అవుతూ ప్రభుత్వాలను శాసిస్తున్నారని, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణంగా శాసనాలు చేయబడుతున్నాయని అన్నారు. నాటి అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు ప్రజలు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, చింతకింది సోమరాజు,దడిపల్లి సైదులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 333
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
గురువారం,
ఏప్రిల్ 30, 2026

# మాదకద్రవ్యాల రవాణా విక్రయ వినియోగంపై గట్టిగా పెట్టాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి

(యాదాద్రి భువనగిరి బ్యూరో), ఏప్రిల్ 29 వార్తా వేదిక సూర్య : మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

బుధవారం మినీ మీటింగ్ హాల్ లో చీజూ=ఐ (నార్కోటిక్స్ కోఆర్డినేషన్) సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ తో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్‌కు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ కళాశాలలు మరియు క్రీడా పోటీల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. విద్యార్థులను దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ మరియు వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ కళాశాలల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి, దాని ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. జిల్లా విద్యా అధికారి (ఐజూ) విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక నష్టాలను వివరించాలని ఆదేశించారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ డ్రగ్స్ సరఫరా, నిల్వ మరియు వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ కాలేజీ,ఫ్యాక్టరీ, గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని,



ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణుమూర్తి, డీఈవో సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, జిల్లా వైద్యాధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



గుండాల ఏప్రిల్ 29 (వార్తవేదిక సూర్య ): గుండాల మండలం సుద్దాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దంతూరి మల్లయ్య ప్రధాన పుత్రుడు అనిల్ గౌడ్ మౌనికల వివాహ మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బడక వెంకన్న యమగాని వెంకటేష్ సూదగాని రామచంద్ర మబ్బు రమేష్,మహిళలు గ్రామ పెద్దలు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## యువతకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





మహేశ్వరం ఏప్రిల్ 29 వార్త వేదిక సూర్య: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా సర్పంచ్ మునగపాటి నవీన్, అధ్యక్షతన పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించరు,ఇట్టి విషయమై గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పిల్లలు తెలియక చేస్తున్న చిన్న చిన్న పొరపాట్లు వారి భవిష్యత్తుపై పెద్ద ప్రభావం చూపుతున్నాయి. పిల్లలు ఇంటర్నెట్ అలవాట్లపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని, సైబర్ క్రైమ్ బారిన పడకుండా కాపాడుకోవాలని తమ పిల్లలకు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు, మహేశ్వరం గ్రామానికి చెందిన వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణీ చేయడము జరిగింది . హేశ్వరం ఎస్సై రాఘవేంద్రర్ , మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లు వాడేటప్పుడు అపరిచితులతో మాట్లాడకూడదని, వ్యక్తిగత ఫోటోలు పాస్ వర్డ్‌లు షేర్ చేయకూడదని వివరించడం జరిగింది. అధేవిధముగా పిల్లలు సైబర్ నేరాలకు గురైతే భయపడకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని లేదా పోలీసు శాఖ వారిని సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మహేశ్వరం మండల పంచాయతీ అధికారి ఎన్, రవీందర్ రెడ్డి , మహేశ్వరం ఎస్సై రాఘవేంద్రర్ , మహేశ్వరం సీడీపీఓ శాంత , సిహెచ్ సంతోష్ కుమార్, ఏపీఎం , మహేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, అంగన్వాడీ టీచర్లు, వివో మహిళలు, స్కూల్ పిల్లలు, గ్రామ పంచాయతి కార్యదర్శి సుజాత,గ్రామస్థులు పాల్గొనరు.

## మే1నుంచి జూన్10 వరకు కరాటే జూడో వేసవి శిక్షణ శిబిరం

మోత్కూరు, ఏప్రిల్ 29 (వార్త వేదిక సూర్య): స్టాండర్డ్ షిటురియో ఇంటర్నేషనల్ కరాటే డూ ఆధ్వర్యంలో మే 1 నుండి జూ 10 వరకు కరాటే జూడో శిక్షణ శిబిరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 5:30 నుండి 7 గంటల వరకు సాయంత్రం 4:30 నుండి 6 గంటల వరకు భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద; నిర్వహిస్తున్నట్లు కరాటే సీనియర్ మాస్టర్ అన్నెపు వెంకట్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరాటే జూడో ఆత్మరక్షణ లాంటి విద్యానని ప్రధానంగా అమ్మాయిలు కరాటే జూడో నేర్చుకోవాలని కోరారు. ఈ శిక్షణలో 6 సంవత్సరాల వయసు నుండి 60 ఏళ్ల వయస్సు వరకు పాల్గొనవచ్చునని అన్నారు. క్రీడల్లో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు 9949536393 నెంబర్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఎస్ ఎస్ సి ఫలితాలలో క్రిష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం





రామన్నపేట, ఏప్రిల్ 29 (వార్తా వేదిక సూర్య) : ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు 34 మంది పరీక్షలకు హాజరుకాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. అప్పం సహస్ర 567/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, రింషా సదాఫ్ 565/600 మార్కులతో ద్వితీయ స్థానంలో, ఎస్. ప్రణతి 560/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరై 35 మందిలో 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.యాదగిరి, డైరెక్టర్ జె.మణి, ఉపాధ్యాయులు రషీద్,మురళి, శ్రీనివాస్, మల్లేష్, అలీమ్, సత్తయ్య ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## వైద్య విద్యలో మెరిసిన నీర్నెముల ఆడబిడ్డ

- తల్లిదండ్రుల, మామయ్య ల కోరిక నెరవేర్చిన డాక్టర్ దివ్య



రామన్నపేట: ఏప్రిల్ 29 (వార్తా వేదిక సూర్య): ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి ఆ ఇంటి వెలుగు అన్న పెద్దల మాటను అక్షరాలా నిజం చేసింది ఆ యువతి. రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ముత్యాల దివ్య , వైద్య విద్య లో అద్భుత ప్రతిభకనబరిచి ఎంబిబిఎస్ పట్ట అందుకుంది. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ సైన్సెస్ కాన్వొకేషన్ లో విసి డాక్టర్ కే రమేష్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ విమల థామస్ ల చేతుల మీదుగా ఆమె ఎంబీబీఎస్ పట్టాను అందుకున్నారు. పీ జీ పూర్తి చేసి, సామాన్యులకు వైద్యం అందిస్తాను. అదే తల్లిదండ్రుల, మా మామయ్య ల ఆశయం. డాక్టర్ ముత్యాల దివ్య అన్నారు. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ముత్యాల దివ్య ని అభినందించారు. వైద్య విద్య పూర్తి చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో మండల టాపర్ గా ఉషశ్రీ



మోత్కూరు, ఏప్రిల్ 29 (వార్త వేదిక సూర్య) మండలంలో ఉన్నట్టు వంటి 6 ప్రభుత్వ పాఠశాలలో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని కొక్కుల ఉషశ్రీ 564 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉషశ్రీ ప్రభుత్వ పాఠశాలల్లోనే మండల టాపర్ గా నిలవడం అభినందనీయమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఉషశ్రీ ని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## పనకబండ గ్రామానికి లైన్ మెన్ ను నియమించాలి



మోత్కూరు, ఏప్రిల్ 29 (వార్తా వేదిక సూర్య): మండలంలోని పనకబండ గ్రామానికి విద్యుత్ లైన్ మెన్ ను లేకపోవడం వల్ల గత ఆరు నెలల నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామ ఉపసర్పంచ్, భాజపా మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ లైన్ మెన్ లేక విద్యుత్ పై ఏ చిన్న సమస్య వచ్చిన ఎల్ సి కావాలంటే ఉన్నతాధికారులకు చెప్ప వలసిన పరిస్థితి వస్తుందన్నారు. పనకబండలో లైన్ మెన్ నియమించాలని విషయంపై గతంలో ఏఈ,ఇతర అధికారులకు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదన్నారు. రానున్న రోజుల్లో వాతావరణంలో మార్పు వచ్చి గాలి దుమారం వర్షాలు తలెత్తితే తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తమ గ్రామానికి లైన్ మెన్ ను వెంటనే నియమించాలని మల్లేశం కోరారు.

## నిరుపేద యువకుని శస్త్రచికిత్స కు మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ చేయూత రూ.53 వేల చెక్కు అందజేత



మోత్కూరు, ఏప్రిల్ 29 .(వార్తా వేదిక సూర్య ): మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సీపీఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు మాజీ ఆంధ్రభూమి రిపోర్టర్ దివంగత కంచి నర్సయ్య కుమారుడు శ్రీనాధ్ కు ఇటీవల హైదరాబాద్ లో యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనాధ్ కి తల్లిదండ్రులు చిన్న వయసులోనే మరణించడంతో ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బందులు పడుతుండగా మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ని ఆశ్రయించగా గ్రూప్ దాతలు,సభ్యులు అందించిన రూ.53 వేలు చెక్కును బుధవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న,మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు గనగాని నర్సయ్య ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్న ఒక్కరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న,మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ,,వాట్సాప్ గ్రూప్ ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు, ఎస్. ఎన్ చారి, ఎడ్ల శ్రీనివాస్, మొగుల్లపల్లి సోమయ్య,గాదేబోయిన నాగరాజు,మొరిగాల శ్రీను,కోమటి జనార్దన్, కురిమిళ్ళ రాములు,గుంటి దేవా,ఇక్కిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.









Printed, Published and [redacted]ned by POLOJU SRINIVASA CHARY, and Printed at [redacted]RYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Na[redacted]r, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com